The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn.) THURSADAY 28-12-33

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరినచో దాని వెలకు పరిమితి లేదు.

సంపుటము ౭ [illegible] } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం॥ పుష్య శు॥ ౧౨ గురువారము ౨౯-౩-౧౩౪౩ ఫ { సంచిక ౬౫

నా చిన్ని కథ.

ప్రయాణమంటే నాకు మిక్కిలి సరదా అందులో బండిప్రయాణమంటే బహు ఆపేక్షవుండేది లోగా ఒకతూరి నేను బండిలో ప్రయాణము సాగించాను. ఆనాడు అదేమి ఖర్మమోకాని నేనసలుకు బండిప్పైపోయింది రెండుమైళ్ళదూరమే అంత దవ్వులోనే పడినపాట్లు చెప్పనలవికావు కొంత దూరమువరకు రాళ్లపై ఎత్తివేసి ఎత్తివేసి నా శరీరమంతయు అదిరిపోయినది మిట్ట పల్లప్రదేశములలో ఇటునటు విసరుటచే టాపుకు నాశిరస్సు తగిలి బ్రద్దలైంది ఇంతలో ఈఅవస్థమారి బురదలో బండి దిగబడ్డది ఇక అచటనుండి కదలనైన లేదు బండివాడు ఎడ్లను కొట్టకొట్టి అలసిపోయినాడు కాని లాభము కలుగలేదు ఏమిసేయవలె దైవమాయని అని ఆలోచిస్తు నేను చివాలున దూకి బండ్లోనుంచి నడచివెళ్లుదామని కొంతదూరము వెళ్లితిని ఇక రెండుమూడు ఫర్లాంగులదూరమునకేకలదు ఆగ్రామము నేనసలు ఇట్టిత్రోవలలో ఎన్నడు నడిచిఎరుగను ఒకచోట చూడగా ఎండిన ప్రదేశమువలెనే కనిపించిందికాని కాలుబెట్టుసరికి మోకాలువరకు దిగబడింది పోయేదిచుట్టాలయింటికిగదాయని మెజోళ్లు, మేలురకంబూట్లు, విలువైన వస్త్రములు ధరించియుంటిని కొంతసేపువరకు పెనగులాడినప్పటికి నాకాలు వెళ్లలే ఆబురదలోనుంచి, అతికష్టముమీద బయటబడ్డది నాకాలు అప్పుడునావేషము నేచూచుకుంటేనే నవ్వువచ్చింది. ఒకకాలేమో షోకుగావుంది రెండవకాలో మరి బురదమయం ఇటుఅటూచూచాను ఎవరూ కనపళ్లే సమీపమున ఓభావి కనిపించింది. అచటికి వెళ్లినకాని దిగరాదు ఇక ఏమిచేయవలెనని ఆలోచించి దూరమున ఒక[హౌజు] గోచరించగా అచటికి పరుగెత్తిన మేజోళ్లువిడచి కాలున, బూటును కడగటము మొదలుపెట్టాను ఇంతలో శనిగ్రహంలాగా దాపరించినాడు ఒక ముసలితాతయ్య అచటినుండి వస్తూనే "ఇదేమయ్యా! పశువులుతాగే నీటిని బురదచే నింపివేయుచున్నావు నీకు తెక్కబట్టినదాయేమి" అని గద్దించి అడిగినాడు మళ్లి బదులిస్తే కొట్టేవాడులాగా కనపడ్డాడు సగము కడిగీకడగనికాలుతో అచటినుండి పరుగెత్తిన కొంతదూరము వెళ్లేవరకు ఒక దిగుడుబావి కనపించింది అచట కాళ్లు శుభ్రపరచుకొని వెళ్లిపోయినాను

అయితే నేచెప్పబోవునదేమిటంటే, ఈసారి మాచుట్టాలింట్లో పెండ్లికార్యమని ఒక శుభపత్రికను పంపినారు ఎన్నడూ వాళ్లింటికి వెళ్లుదామంటేవీలుచిక్కిందికాదు, ఇందుకు కారణమేమంటే అసలు అప్పూరు రైలుస్టేషనుకు దాదాపు ౨౦ మైళ్లదూరము, త్రోవలు బాగులేవు లోగాఒకటి రెండు పర్యాయములు వెళ్లి పైనచెప్పిన చొప్పున చాలా అవస్థపడ్డాను. అందుకే ఇపుడు వర్షకాలము ఈసమయములో వెళ్లాలంటే వేరేయమబాధలుపడ నవసరములేదనుకొండి

పోకతప్పినదికాదు స్టేషనుకు వెళ్లి రైలుబండి ఎక్కి గోల్కొండ స్టేషనులో దిగాను. రైలుదిగునరికి ఒకమనుష్యుడు నావైపుకు పరుగెత్తివచ్చినాడు. నేవాణ్ణిమాంది మావాళ్లు నాకోరకు పంపినమనుష్యుడనుకున్నా. వచ్చిన ఆమనుష్యుడు నాచేతిలోని సూటుకేసు లాక్కొని "అయ్యా! ఏడికిపోతారు కిరాయకు బండిని తీసుకరావలెనా? అని ప్రశ్నించాడు "అవునయ్యా! మైలారం వెళ్లవలసివుంది మరిబాడిగెంత? అని అడిగినాను "అబ్బో! మైలారమూ మైలారం ఈడికి (౧౦) కోసులదూరము నాలుగురూపాయిలు అయ్యాండి. అని అన్నాడు అచట ఇంకెవ్వరుబండివాళ్లు కనిపించలే కాబట్టి ఒప్పుకోక తప్పినదికాదు. సరే "బండిత్వరగా తీసుకరా" అన్నా "మంచిది, మీరిక్కడనే కూకోండి నేనిప్పుడే బండిని తీసుకొస్తా" నని వెళ్లిపోయినాడు ౧౫-౨౦-౩౦ నిమిషములు లెక్కిస్తూ అలాగే కూర్చున్నా కాని బండిరాలేదు ఒక ఘంటకు వచ్చినాడు బండియుక్తం ఆబండివాడు నా సూటుకేసుతీసి బండ్లో పారవేసి నేనుకూడా ఎక్కినాను అప్పుడు సుమారు ౧౨ ఘంటలు "ఎన్నిఘంటలవరకు మైలవరంకు తీసుకెళ్లుతావు" అని ప్రశ్నించగా "పొద్దూకెవరకు తీసుకపోతా" నన్నాడు ప్రయాణము సాగించినాము మామూలువలెనే బండి ఎత్తివేయుట, విసరుట, దిగబడుట మాత్రము తప్పిందికాదు కొంతదూరము వెళ్లిన పదప నేపడుకున్నాను బండ్లో అట్లాగే చప్పున నిద్రవట్టింది ఇట్లా ఎంతదూర మెళ్లడమైందో తెలియలేదు కాని చప్పునమేల్కొచ్చిందినాకు చూచునరికి బండినిండనీళ్ళే నాబట్టలన్నియు తడసినవి ఇటుఅటు చూచునరికి చుట్టు జలమే కనిపించింది నాకు చాలా భయమేసింది నోటమాటకూడా వెళ్లలే సూటుకేసుకూడా నీళ్లలో నాంతూనేవుంది కాని దిగులుచేత దానిమాటే మరచిపోయినాను ఇట్లా కొంతకాలమువరకు బయటబడ్డాం ప్రవాహంలోనుంచి "ఏమోయి! బండిని నీళ్లల్లోకి తీసుకొచ్చినావు "అని కోపంగా ప్రశ్నించాను "అయ్యా, ఇదిమాకు క్రొత్తకాదు ఇటువంటివి మాత్రోవల్లల్లోఎన్నోకలుస్తవి మీరంటేదొరలు సడకులమీద పోతారు ఏకష్టమెరుగరు మాకు ఇవ్వేసడకులయ్యా" అని జవాబు చెప్పినాడు

పాయింత్రి సమయము చల్లని పిల్లవాయువు వీచుచున్నవి నా ఒడలిమీదిబటలేమో తడసివుండెను. నాకు చాలా చలివేసింది. అప్పుడు నాదృష్టి సూటుకేసుపై పడ్డది. తెరచి చూచునప్పటికి దుస్తులన్నియు తడిసివున్నవి. అందుల్లో పెండ్లికట్నములుకూడా వుండెను. అవికూడ తడసిపోయినావి ఇక ఏమిచేయవలెనో తోచలేదు. ఇట్టి అవస్థ నేనెన్నడెరుగను. ఇదిపాకు సైదుమామారీ ఆవస్థ నిజంగా మాభోంట్లకు ఇలాంటి త్రోవలలో ప్రయాణము సంభవించెనా! పాదములోజలవర్షమై నా మంచముక్కలే తప్పదు హాయిగారోడ్లపై మోటారుపైననో, సైకిల్పైననో, గుఱ్ఱపుబండిపై ... పడినవాండ్లకు ఈలాంటి త్రోవలలో వెళ్లి అవస్థపడితేనేకాని తెలుస్తుంది చెప్పాలంటే వ్రాయాలంటే నలవికాదు ఈఅవస్థలతో పెండ్లిలగ్నము ఎత్తిపోయి తిరిగి చావ్రుతుకులతో కొంపకుచేరినాము

కాబట్టి ఈచిన్నికథను పత్రికలో ప్రకటించి పాఠకులకు శ్రమగలిగించిందెందుకంటే గ్రామవాసులకెల్లప్పుడు ఇలాంటి కష్టాలు సంభవిస్తావుంటాయి కాబట్టి ప్రభువుగారు పల్లెటూరి ప్రజలయందు పట్టుదలవహించి రోడ్లులేని గ్రామములకెల్ల రోడ్లుకల్పించగలందులకై పాఠకులెల్లరున్ప్రోత్సాహము కలిగించవలెనని నాయభిప్రాయము అంటే వ్యాసకర్తలు, రోడ్లకొరకును, పాఠశాలల కొరకును, ప్రతిపత్రికయందును తమతమ వ్యాసములచే నింపివేసినచో ప్రభుత్వమువారికికూడా టువైపు దృష్టి మరలును,

ఇట్టివిషయమై ప్రభుత్వమువారు తప్పక శ్రద్ధవహించవలయును లేకున్న పల్లెటూళ్ల ప్రజలెల్లప్పుడును నష్టములకే గురియగుచున్నారు కాబట్టి సర్కారువారు రోడ్లవిషయమై శ్రద్ధవహించినారంటే ప్రజలు పసుపాశ్యలను చాలామట్టుకు తగ్గుననుటకు సందియములేదు ఇంతియేనాప్రార్థన,

పాఠకులారా! మీకు వేసట గలిగించితిని క్షమించవలయును. వచ్చేపత్రికలో పాఠశాలల విషయమై వ్యాసము ప్రకటించి మీఅందరి కరుణకు పాత్రుడగుచున్నాడ ఇక సెలవు గైకొందును

"ఇట్లు పత్రికాసఖుడు,"

పల్లెటూరి ప్రజలనివేదనము

సర్కారువారు శ్రద్ధ వహించవలసినఅంశము

(గొట్టిపర్తి రైతులు)

(పటేలు పటువారీల దౌర్జన్యము)

నల్లగొండజిల్లా, సూర్యాపేట తాలూకాలో పెదన గొట్టిపర్తి, జలాలుపురం, రావులపల్లి గ్రామాదుల పటేలు పటువారీల దౌర్జన్యము చాలా అధికముగా ఉన్నది మహా ఘనత నిజాం ప్రభువుగారు రైతులపై అనుగ్రహము గలవారలై మూడు సంవత్సరములనుండి గవర్నమెంటు సిస్తులలో రకం క్షమించినను మా గ్రామాదులలో అమలుజరుగుట లేదు కావున మేము సంవత్సరములనుండి తెలివిగల, తమపై భారి తెప్పించుటవంటి రైతులకు తప్ప తక్కిన రైతులనుండి సర్కారు సిస్తులు యథాప్రకారముగానే వసూలుచేయుచుండిరి యిది యును గాక జమాబంది ఖర్చులనియు కూడా భారించి వసూలు చేయుచున్నారు యిట్టి మొండి పేటలు మేము ఎవరిచే చెప్పుకొన్నను తగుసాక్ష్యము కలుగకపోవుటచేత ఏమియు చేయలేనివారలమైతిమి యీ సంవత్సరంకూడా తలుపెట్టియున్నారు చివరకు విసిగి, వేసారి గష్యుతుపత్రిక మూలకముగా తెల్పుకొనుచున్నాము

తమకు లజిను బోధపడుటకు తమవైపునుండి ఎవరైన సహోదారును గ్రామ పరిశీలనా విషయమై పంపించిన ప్రతి విషయమునకు తగుసాక్ష్యము ఇప్పించగల ధైర్యము మాయందు గలదు. మరియు గ్రామమున ఎవరైన మరణించుటచే పట్టా తబ్దీలు విషయమై నూటికి ఇరువై రూపాయిలు లంచము చెల్లించినంతవరకు ఎన్ని సంవత్సరములు గడచినను అడుగు వారు కలరా? లేరు! ఇదియును గాక వారివాండ్లు లేనట్టి పటేదారు మరణించెనని లేక గ్రామమునుండి వెడలిపోయినని అట్టిభూములలో కొంతభాగము పటేలుపట్వారీల నిజపర చుకొనుటయో తమ స్వాధీనములో ఉండబడిన రైతులకు పట్టా చేయించుటకూడా కలదు ఇట్టి చర్యలచే మాకు నష్టము కలుగుటయే గాక సర్కారువారికి కూడా సంభవించుననుటకు సంశయములేదు కావున ఇట్టి ముఖ్యమైన అంశములు మహా ఘనత ప్రభువుగారి దృష్టిలో గోచరించునట్లు మా బీదరైతుల ఘోష వినుకొనగలరని ఈ పత్రిక ద్వారా మనవి చేసుకొనుచున్నాము

ఇట్లు

గొట్టిపర్తి, జలాలుపురం, రావులపల్లి రైతులు

(రయ్యతు సంచిక)

జాగీరులో మాఫీ

రాజా శివరాజ ధర్మవంత బహద్దూరుగారు తమ జాగీరులోని రైతుల బీదస్థితుల ననుసరించి యీ సంవత్సర ఖరీపు పైరుల కిస్తులో రూపాయకు రెండు అణాలు క్షమించిరని తెలియుచున్నది

[రయ్యతు]

పాయగా యెలగడప

(ఖానాపురం)

తల్లి దెబ్బలుకొట్టిన పాలుదొరుకునని ధైర్యముండదా?

ఖానాపురం——జమీందారు

ఖానాపురం ఆసిఫాబాదుజిల్లాలో గల యెలగడప పాయగాలోని గ్రామము పాయగా సుల్తానుల్ముల్కు బహద్దూరుగారిదై యున్నది జాగీరు రైతులు నవాబుగారి దయను మనసు చేత చాలా సుఖముగా నే యున్నాము గడుపు చున్నాము ప్రస్తుత విషయమునకు కూడా ఖాన్గీ యిలాకాలవలెనే అమలు జరుగుచున్న వి. కాని ఎప్పుడైతే మహాఘనత సర్కారు మాల్గుజారీనుండి నిషాద్ ఇతర ఆజ్ఞాపించి సర్క్యులర్ ద్వారా రైతుల కనిష్ట విస్తారముల ననుసరించి నానాకాలం పంటలపై నూటాయకు నాల్గు అణాలు ప్రధానపంటలకు రెండుఅణాలు ప్రకారం క్షమించియున్నారు యీ బీదరైతులుమాత్రము ఆ దౌర్భాగ్యము ఏల నోచుకోవలెనో చాలా చింతగానున్నది కావున ఖాల్సాలకవలెనే పాయగా యిలాకాలకు కూడా క్షమించగలందులకు ఇప్పుడే ప్రజల ఇనతించియున్నాము. కేవలము ఖానాపురం రైతుస్థితి చాలా భారముగా ఉన్నది రైతులస్థితి సంపూర్ణముగా గ్రహించుటకరకని విశదముగా తెలిసియున్నను యీ బీదరైతులపై కరుణవహించక పోవుట మా దురదృష్టముగాక మరేమందుము

యీ సంవత్సరం పంటలు అయిను ఆశాల నాల్గవపాయిలకంటె ఎక్కువ పండలేదు మరియు సర్కారుశిస్తు చెల్లించుట చింతయందు ఆహార, ఖరావిషయములపై చాలా బాధపడుచున్నాము కావున పాయగా యిలాకా రైతులపై అనుగ్రహం గలవారై మహా ఘనత నిజాం ప్రభువుగారు ఖాల్సా యిలాకావలెనే క్షమించి యీ బీదరైతుల మనస్సుల కృతార్థపరచగలరని నమ్ముచున్నాము

బాల్యమున మేము తల్లి పోసపెట్టు జననీ కొట్టి, తిట్టులేక పాలుఇచ్చువారు కారు అయినను పాలుత్రాగుట మా విధియగుటవలన ఎన్ని దెబ్బలు అయినను ఓర్చుకొని పాలుత్రాగుట విధిగ నెంచితిమి అట్టి అవస్థ బాల్యముననే అంతరించెనని తలచి మికొని యౌవన, వృద్ధాప్యములందుకూడా తప్పనందుకు మిక్కిలి సంతోషము

శవము బ్రతుకుట

గుల్బర్గా జిల్లాలో మండిపార అను మహల్లాలో ప్లేగుచే ఒక యువకుడు మృతినొందియుండెను దహనసంస్కారముల ప్రయత్నములు జరుగుచునే యుండెను యింతలో రెండుగంటలకాలం జరిగెను. తిరిగి మృతిజెందిన యువకుడు లేచి కూర్చొనెను యుక్తతచేతకూడా విముక్తి కాబడి ప్లేగువ్యాధి కూడా పగిలి ఆరోగ్యముగా ఉన్నాడని తెలియుచున్నది

నిర్మల

(విలేఖరి)

ఇది తాలూకా గ్రామము ఆదిలాబాదు జిల్లాలోచేరినది ఇక్కడికి మహారాష్ట్రదేశము సమీపముగా నున్నందున త్రిలింగ (తెలుగు) భాష మహారాష్ట్ర భాషతో సంకలితమై ప్రాంతీగా మహారాష్ట్రముగాక పూర్తి తెనుగుగాక ఆర్థజర్తీ న్యాయముగా నున్నది భూయిష్ఠమై బ్రాహ్మణుల మొదలు అంత్యజాలివారివరకు ఒకేవిధమైన పల్లెలలో యున్నది ఇవిత సిల్కు గ్రామములోని పేట, బుధ, గురువారముల పేటలు బంగారపేట, షరాఫ పేట, వెంకటాద్రిపేట, ముల్లన్నపేట, బ్రహ్మపురి, భస్మా, యివి పీపుల పేర్లతో వ్యవహరింపబడుచున్నను ఒక్కొక్క మహాజాయింట ప్రహాసంఖ్య వైశాల్యముల తో నొప్పుచున్నది ఇక్కడ ప్రాచుర్య మహాకూడా వేలు మగ్రాముకు ఖుట్టించిన పర్వతరాజముల కలవు గ్రామముమధ్యలో కొన్ని గుట్టలున్నవి అందులో నాక గుట్టపై పూర్వము పెట్టుబడిపెట్టు నాటి పరిపాలన మిక్కుటముగ అదనుటకు నవిశ్వనముగా నవి నాయాంకితములు కొన్నిధ్వంసములైన నాపము లక్కడక్కడ శైథిల్యమును పొందుచున్నను చూపరుల కింపైన దృశ్యములగుచున్నవి

వివిధ ధనసాధ నిర్మింపబడిన కోటలు, మహోద్యానములు, పరిమళ క్రీడా గృహములు గ నివ్యనుదిరములు నైవ్యాసనములు, అయుధ గారములు మొదలగు మహములు, స్త్రీ నివాసస్థలములు, సభాస్థానములు, సరస్సులు ఉద్యానవనములు మొదలగు రాజ్యముటూరి, సున్నముచే కట్టబడిన సుధ్యములు పూర్వ సంఖ్యాకములై నేటికని యాతని మహాప్రయత్నములు స్పష్టపరచుచున్నవి ప్రస్తుతమూరిలో గడ్డి, హనుమంతు కోష్టి, స్టేషన్ హూస్ స్త్రీవై ద్యాలయములు కచ్చేరీలు అప్షీసులున్నియు పెంసాయిలోనే ఉన్నవి ఆది గ్రామముతో సంబంధించియున్నను మస్జిద్ గ్రామమునకు రెండుమైళ్ల

దూరము ఇచ్చటినుండి నలుదెసలకు నాలుగు మోటారు సర్వీసులు కలవు తూర్పు మంచిర్యాల సేషన్ వరకు దక్షిణాన జిన్నారం వరకు, పశ్చిమము వార్ధా వరకు, ఉత్తరము ఆసిఫాబాదు వరకు ప్రతిదినము నడుచుచున్నవి ఇవటి నిమిత్తమై గోదావరీ డిన్నల్లిలోనూ గోదావరి నది కలదు దానిపై మున్నిటివరకు వంతెన (బ్రిడ్జి) లేకపోవుట ఇవలన రోజువారి ప్రతిదినమాగవలెకి రాకపోకలు "పుట్టి" యనుకో పడవలో స్నానము చేరవలె యీ ఘాటులు అల్లే యుతే కొంతదిగనే యుక్కమండిరి కొంత దూరముపై రంగంలో ప్రాణనష్టము గూడ జరిగెను ఈ కాలంలో ప్రవాహము పొంగి పైనపడు రెండు దినములవరకు పుట్టినిలుపు చేయుకుండిరి ఒక్కొక్కప్పుడా పుట్టిగూడ మునిగిపోయి యెక్కడనో కొట్టుకొనిపోయెను దీనివలన సామాను మిగులవారి గొంగలుపుచుండెను. ఇవి ప్రజల క్రమము దయాయుయులు మా పవిత్ర నిజాం ప్రభువుగారు ప్రజాసౌకర్యార్థము గోదావరిపై బొన్న తనున పెద్ద తరిమలు వంతెన కట్టించియున్నారు ఇప్పుడు మోటార్లు ఎండ్లు మనుష్యులు యింతప్రవాహము వచ్చినను రాత్రిందివము లీలం తెనపై నడుచుచు శ్రీశ్రీ ప్రభువుగారి ప్రజానురాగమును ప్రశంసించుచున్నారు వారధిపై నడచుచున్న ప్రతిమానవుడును శ్రీ ప్రభువుగారి ఆయురారోగ్యముల నభిలషింపని వాడు లేడు

పోలీసువారి సొత్తు దొంగిలించుట

బీదరు జిల్లాలో అహమ్మదపురం అను లో దొంగల భయము చాలా మిక్కుటమైనందున సర్కారు ఖానాయి తహశీలు కచేరియు కొంతకాలమువరకు అచటినుండి ఉద్గీరకు మార్చబడెనట పట్టణములో ప్లేగుబాధ ఎక్కువగా నున్నందున అని చాలామంది ఉద్యోగస్థులు ప్లేగు శిబిరములలో నుండుట జూచి దొంగలు మరింత ధైర్యముతో తమపని సాగించుచున్నారు చాలామంది ఉద్యోగస్థులు మున్సిఫ్ మేజస్ట్రేటు ఆఫీసు ఆవరణలో కాపురముంటూ ఉన్నప్పటికి, పోలీసు సబిన్స్పెక్టరున్న ఆఫీసులోనుండు అక్కడ గుమాస్తాలున్న దొంగలబాధకు గురియగుట చిత్రముగా నున్నది అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు నలుగురు పోలీసు అధికారుల తోగూడి అహమ్మదపురముకు వచ్చి పరిశోధన సల్పుచున్నట్లు అరెస్టులేమియు జరుగ లేదని తెలియుచున్నది

1918 సంవత్సరంలో స్థాపితము

వి. యస్. శాస్త్రి అండ్ సన్సు

సైంటిఫిక్ ఆప్టిషియన్సు

సాండర్సురోడ్డు సికింద్రాబాదు దక్కన్

16 సంవత్సరములనించి నేత్రపరీక్ష చేయుటలోను. లెక్క ప్రకారం అద్దములు తయారు చేసుటలోను, సరియగు మెసినులో బిగించి న్యాయమయిన ధరలకు గ్యారంటీగా సప్లయి చేయుటలోను అనేక యోగ్యతా పత్రములు పొందినది మీ నేత్రములు పరీక్ష చేయించుకొని తగిన అద్దములు పొంది సుఖింపుడు.

V S SASTRY & SONS
Scientific Opticians
Saunders Road
Secunderabad—Dn

మా విమాన టప్పా

(నారదమహర్షి)

నారాయణ స్మరణపూర్వముగా శతంజీవశరదో వర్ధమానమగునటుల ననుగ్రహించి మా శిష్యునకు వ్రాయు శ్రీముఖ విశేషాంశములు

ప్రియశిష్యా ప్రార్థమున్నను లోకానుగ్రహార్థము నీకుఁ గలిగిన సందేహ నివారణమునకై విమానటపాలో పంపిన యమచిత్రగుప్తుల ఖండనాభిప్రాయ పత్రికలు రెండును మాకు చేరినవి "ఇవియే వాక్యములని తలచుచున్నాను" అని నీవ్రాసిన లేఖపై యిదియేదియో మంచి సమయమే నమస్కారమని ప్రథమమున సంతసించితినిఁ గాని విషయ విమర్శన చేయుకొలఁది యాతురతఁ జెందఁగూడదని చిత్రగుప్త యమ వాదోపవాదముల సామాలముగాఁ జాచితిని మర్త్యలమాన కులకు మానిసుల మాంసాహార మీమాంసము సకాముకోపమ్యుదింకటి యలజడిఁ బడియెనని సకరుణముగ తర్కముఁ దోచెను

శిష్యోత్తమా నాకు గాక అనునినవో దుర్భలమునకును మాంసాహారవిషయమై భయపడుచున్నారు అనున్రాతకును చాలా యాశ్చర్యముఁ గలిగినది గావి గొప్పగొప్ప వారనుచున్నారు. ఆను అనులోకుల ఆందోళనకును నీకుఁ గలిగిన భయమునకును స్వస్తివాచకముఁ జెప్పక యూఱకుండుట మంచిదిగాదనియు యిదివఱకువలె తమా పొఁజూఁచుము నీపనయమున వాదముఁ జెంచుట సమంజసముఁ గాదనియుఁ యిట్టిసమయమున మా బోట్ల యభిప్రాయము నీద్వారా లోకమునకుఁ దెలియజేయుట న్యాయమనియు నూహించి చిత్రగుప్త యమ వ్యాసములను విమర్శించుచు సిద్ధాంత వాక్యములను వ్రాయుచున్నాను సావధాన చిత్తత నాలోకింపుము

చిత్రగుప్తుని వ్రాతలో సత్యముఁ గలదని తృతీయులమని తీర్మానించుకొనుచున్న రెడ్డి రాజసాహంకారి యుక్తసాత్త్వికము నలవఱచుకొనకున్నచో భావిభారతరాజ్యాపోధముల నెట్లు మూలబిలికలుగా నిలువఁగలరో? యాలోచించుము రెడ్డిజనసంఘ తీర్మానమందలి రెండును ముఖ్యకారణములే అని వ్రాసిన యముఁ యాక్షేపణమంత సమంజసముగాఁ లేదు యీ భూతదయయను ప్రశ్నము తనపైననే ప్రయోగించినచో యముఁ డేమి సమాధానముఁ జెప్పవో విచారింపుము? ఉడుముకేలరా యూరిలోనివార్త పులుఁగు పుట్టనని పుట్టలోనుండెక? అనునట్లు సచివపుజ్ఞప్తుడగు చిత్రగుప్తుడెట్లు జెప్పిన నట్లు నడుచుకొనక తనకేల యముఁడీగోడవ

పురాణముల గాథలనే జూపెదను అనుయమునికివ్రాతలు నప్పుఁబుట్టించుచున్నవి పురాణములు వ్రాసినవారెవరు మా మహర్షులుగారా మా మహర్షులవద్దనున్న నీబోటి ప్రియశిష్యులుగాదా మహర్షుల మహావాక్యములను సందర్భానుసారముగా నెకనక్కరముఁ గుదిగ్రుచ్చి గ్రంథరూపమున తయారుజేసినది, వాటి యాధారమేగదా తనపింపాసనమునకు ముఖ్యాధారము ప్రతాపరెడ్డిగారి పూర్వ వయశ్చరిత్ర యితనికేమి తెలియును పూర్వాపరవిజ్ఞానచతుర్ముఖులగు మనువంటి మహర్షులకుఁ దక్క యింతయేల రెడ్డిగారు తమ పూర్వవయస్సున మాంసముఁ దినిరా లేదా ఎచ్చారించుకొనుము మా దివ్యదర్శనమునకు నిదర్శనముగా చిత్రగుప్తా జాగ్రత అని వ్రాసినాడెందుకో చిత్రగుప్తుడోసారి పత్రములు తారుమారుఁ జేసినచో తన యముపదమునకు మాతిరయ్యెను రాజా గనుక మంత్రి యెట్లు చెప్పిన నట్లు నడుచుకొనుఁ రాజు యిక్కట్లకు లోనగును

శిష్యా వింటివా మేము శాసనముఁగా తయారుజేయునయయును తాను నడువవలయునే గాని యముడు మాఱుమాటాడరాదు యింతటి యముని ఖండనముకు మాడినమును చిత్రగుప్తుని సందేశమునకు మండనమును నిపుణులని చూచి అదా మహర్షుల యనుశాసనము పైన నే తననవడి యాధారపడియున్నది గన తాను స్వతంత్రుడుగాడు యముడు చూడుము. మాయాత్రేయ మహర్షిలోకానుగ్రహార్థము శిష్యుల కెట్లాయుర్వేదముని బోధించినాడో

మా మాంసబృంహణముల చరకసూత్రస్థానము

(మాంసము పెరుగుటకు (జేయును)

మా రసప్రీణ మతే చ సూ

(మాంసరసము తృప్తిని గలుగఁజేయును

శ్లో॥ శరీరబృంహణే నాన్యత్ ఖాద్యం మాంసాద్విశిష్యతే

చ సూ

శరీరమును బలిష్ఠపఱచుటయందు మాంసమునకంటె మించిన యాహారము మఱియొకటి లేదు.

శ్లో॥ మృతం క్షీణ... [illegible]

... [illegible]

చ సూ

తనంతటఁ జచ్చిన కృశించియున్న మిక్కిలి ముసలిదైన చెడిపోయిన మంచిగా పండని విషజంతువుల చేతగాని విషసంబంధముచేతఁగాని చచ్చిన జంతువులను మిక్కిలి బలహీనమగు నవిగల ప్రాంతములు [illegible] పెంచఁబడినవి వ్యాఘ్రాది మృగములచేఁ గఱవఁబడినవైనను ఇట్టి జంతువుల మాంసము తినక పరిత్యజించవలయును

శ్లో॥ అతోఽన్యథాహితం బృంహణం బలవర్ధనం

చ సూ

మీద చెప్పఁబడిన వాటికంటె నితరమైన మాంసము మేలైనదిగాను బలిష్ఠించునదిగను బలము నధికపఱచునదిగను ఉండును

శ్లో॥ ప్రీణనం సర్వభూతానాం హృద్యో మాంసరసః పరం

చ సూ

మాంసరసము సమస్త ప్రాణులకును తృప్తికరమగను మిక్కిలి మనోహరముగను ఉండును

శ్లో॥ శుష్యతాం వ్యాధిముక్తానాం కృశానాం క్షీణరేతసాం

బలవర్ణార్థినాంచైవ రసంవిద్యాద్యథామృతం చ సూ

క్షయరోగులకును వ్యాధిలోనుంచి ఆరోగ్యము నొందుచున్నవారలకును కృశించియుండువారలకును వీర్యనష్టముగల వారలకును బలము కాంతి పొటిమఁ గోరువారలకును మాంసరస మమృతతుల్యమై యుండును

శ్లో॥ సర్వరోగప్రశమనం యథాస్వం విహితం రసం

విద్యాత్స్వర్యం బలకరం వయోబుద్ధీంద్రియాయుషాం

చ సూ

అయా ప్రకృతి కనుగుణ్యముగు మాంసరసము సకలరోగములను పోగొట్టునదిగను, కంఠస్వరమును బాగుఁజేయునదిగను వయసు బుద్ధి ఇంద్రియములు ఆయుస్సు వీటికి పటుత్వము నిచ్చునదిగను ఉండును

శ్లో॥ [illegible]

[illegible]

చ సూ

[illegible] మాంసరసము [illegible] నుపయోగించదగినదని [illegible]

[illegible] ఇట్టి [illegible] అని [illegible]

శిష్యా యాదినిబట్టి దేహారోగ్యము [illegible] భర్మసాధనము" శరీరమే అన్నిధర్మములకును ప్రధాన సాధనము పర్యవసానమందు ఋషులకు [illegible] ఇతరములగు సర్వవిషయముల నట్టిది శరీరమును కాపాడుకొనవలయును

ఇట్టి మా మహర్షులందఱును లోకానుగ్రహార్థము మాంసాహార గుణములను నెఱిగియు మానవారోగ్య రక్షణమునకు నెఱిగియు నెక్కుడుగ వ్రాసియున్నారు. వాటి నన్నిటిని దమపుకొనుటకు నిది కాలవిస్తరమగునని వ్రాయక సంక్షేపించితిని

శిష్యాగ్రణీ మాంసాహారము నెట్లు సిద్ధాంతీకరించితినో తెలుసుకొని లోకమునకుఁ దెలియఁజేయుము నీవందియుముమ నీవును లోకసంశయమును" బాపుము" ఇదియొకహరిశ్చంద్ర సత్యవిజయము గాదా నిరంకుశ నమాజముల గర్వభంగముఁ గాని" నాకపోవుటచే నిట్టి వాదోపవాదములుఁ చెంచుట మంచిది గాదనియే నా యీ హితోపదేశమును మహాశయా దేశమునకు నీతి వెంటనే తెలియఁజేయుచితిని" మాంసం మాంసేన వర్ధతే" మాంసము మాంసముచేతనే వృద్ధినొందును అనునట్లు ప్రథమమున దేహసేవను తన్మూలమున దేశసేవయు తదనంతరమున దేవసేవయు చేయుటవలన లోకమునకుఁ దెలియఁజేయుము మీ మానవలోకము రానురాను గర్వభూయిష్ఠమై అన్యాక్రాంతమై పోవుచున్నది గావున తగురీతి నాకతినాకరు ప్రోత్సహించుకొనుచు సర్వకర్మముల కని బలపరాక్రమ యశోధనవంతులగుదురు గాక

స్వస్తి సర్వేషాం సుమంగళాని భవంతు

ఇతి

నారాయణస్మృతి

రహబరు, ముషీరు, దకన్‌న్యూస్ క్షమాపణకోరుట

కోర్టును ధిక్కరించిన నేరము

డిసెంబరు ౧౧వ గురువారమునాడు హైదరాబాదు హైకోర్టు న్యాయమూర్తులు — నవాబ్ అక్బర్ యార్‌జంగ్, నవాబ్ నాజర్ యార్‌జంగ్, రాజాబహాదర్ రాయ్ విశ్వేశ్వర్‌నాథ్ బహాదర్లు — రహబర్, ముషీర్ పత్రికలపైనను దకన్‌న్యూస్ ఏజన్సీపైనను తేబడిన కోర్టు ధిక్కారపు నేరమును విచారించిరి. కుల్బర్గా వాస్తవ్యుడైన షర్మష్ఫ ఫతేపూరితాను వొకడనికుడ నపరాధుని తప్పునదియని ప్లీడరగు ఖలీలుజ్ జామాన్ సిద్దికిగారు కోర్టువారి దృష్టికి దెచ్చి పైజెప్పిన మూడువార్తా సంస్థలకును నోటీసులను అందజేసియుండిరి

నేరముయొక్క వివరము లేవనగా కొన్ని నెలల క్రిందట హైదరాబాదు నగరపోలీసులు సదరువర్తకుని ఒకానొక హత్యాప్రయత్నానకునిగా అనుమానించి అరెస్టుచేసి యుండిరి ఇట్టి నేరస్థుడయిన అతని తరపున ఖలీలుజ్జామాన్ సిద్దికీ, హైకోర్టులో హాజరై నేరస్థుని జమానతుపై వదలవలసినదిగ కోరిరి. జమానతుకై పెట్టబడిన దరఖాస్తు కోర్టువారి విచారణలో నుండగానే, దక్కన్‌న్యూస్ సర్వీసు, ఎంపిన రెండువ్యాసములను రహబరు దక్కన్, ముషీరు దక్కన్ పత్రికలు ప్రకటించెను. ఆవ్యాసములు ఫతేపూరి గొప్ప నేరము చేయలేదని జమానతు దరఖాస్తు కోర్టువారి విచారణకు వచ్చినపుడు నేరస్థుని ప్లీడరు ఆవ్యాసములను కోర్టువారి దృష్టికి తెచ్చి ఆవ్యాసములలో నిష్పక్షపాతమైన తీర్పునకు అటంకము కలుగజేయునున్నట్టి వాటిని సప్రయించినప్పటికీ యును ప్రకటించినట్లయితే వార్తా సంస్థలు కోర్టును ధిక్కరించినట్లయునని వాదించెను. న్యాయమూర్తులు నేరస్థుని హాయిద రాబాదు నగర మునిసిపాలిటీ సరిహద్దును దాటరాదను అనుబద్ధ్యాదికములగు కొన్ని షరతులతో ఇరువదివేల రూపాయల ధరావతుపై విడుదలచేయుట కొజ్ఞాపించెను. కేసు విచారణ జరుగుచుండగనే పైజెప్పిన వార్తాపత్రికలను న్యూస్ సర్వీసునకును సమ్మనుల బంపిరి

గురువారమునాడు పైమూడు సంస్థలపక్షమునకు మహమ్మదు అబ్దుల్లా వకీలుగారు కోర్టులో హాజరై ముందుచెప్పిన వ్యాసములను ప్రకటించినందుకై క్షమాపణచెప్పి మోపబడిన కోర్టు ధిక్కార నేరము తొలగింప వలసినదిగ కోరిరి. నేరస్థుని పక్షీయుల అంశముపై చర్యగైకొన వలసినదిగ కోరలేదు. న్యాయమూర్తులు తీర్పుజెప్పుచు కోర్టులో జరుగుచున్న వ్యవహారమును ప్రకటించుటకు పత్రికలకు స్వాతంత్ర్యము కలదుకాని నేరస్థుని విచారణ పక్షపాతముగ జరుగుటకు అభ్యంతరకరమగు దోషారోపణలను ప్రకటించుటకు కూడదనియు, ప్రస్తుతసందర్భమున కోర్టుధిక్కారముచే నేరస్థులయినవారు క్షమాపణకోరుటవలన చర్యగైకొనుట అనవసరమనియు చెప్పి క్షమాపణను ఫైలులో జేర్చుకొనిరి.

సర్ అక్బర్ హైదరీగారు

ఆంధ్రభాష సంస్కృత పోషణమునకై వాగ్దానము

హనుమకొండ, డిసెంబరు ౧౦ —

వరంగల్లు ఇంటర్మీడియేట్ కళాశాలవారి ఆహ్వానముపై నవాబ్ అక్బర్ హైదర్ నవాజ్ జంగ్ బహాదర్ గారు నిన్న మధ్యాహ్నము ఇచటికి వచ్చిరి వారిగౌరవార్థమై కళాశాలలో నొకసభ జరిగెను. హాకీ అధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి. కార్యక్రమము బాలుర ప్రార్థనతో ప్రారంభమయ్యెను తర్వాత పద్యములు పాడుట మొదలగు కార్యక్రమము బాలవేపు జరిగెను అంతట హైదరీగారిని ప్రశంసించుచు రెండు పద్యాత్మకములైన విజ్ఞప్తిపత్రములు సమర్పింపబడెను. అవిరెండును కళాశాలలోని ఉపాధ్యాయులచేతనే రచింపబడెను, వాటిలో మాణిక్ షా తెలుగులో రచించినదానితో సర్ అక్బర్ గారు అతిమనస్థులైరి

తర్వాత కళాశాలాధ్యక్షులగు అజీజ్‌ఖాన్ గారు పార్శీ, అరబ్బీ, తెలుగు, సంస్కృత భాషలలో కళాశాలయందు ఉపన్యాసకుల నుంచుటకే ర్పాటుచేయ వలసినదిగ కోరుచు ఉర్దులో దీర్ఘమైన నివేదికను చదివిరి. ఆభాషలకన్నిటికి ఏర్పాటు చేయుట సాధ్యము గాకున్నను అధమపక్షము తెలుగు సంస్కృతములకైనను ఏర్పాటు అవసరము. కారణమేమనగా వరంగల్లు తెలంగానా ప్రాంతపు విజ్ఞానచక్రమునకు కేంద్రమేగాక ప్రాచీనాంధ్ర రాజులపరిపాలనకు రాజధానిగానుండెను.

ఇప్పటి గృహములో స్థలము చాలనందున సమీపమునందు రెండుబాల్డింగులు పైతము కిరాయకు గైకొనవలసివచ్చెననియు, చీఫ్ యింజినీయరు ప్లానులు వేసి ఇంకొకగృహము కట్టించుటకగు ఖర్చుల అంచనాను నివేదించిరనియు దానికితగిన ద్రవ్యము లేనందున మంజూరుకాలేదనియు ఈవిషయమును అనుకూలముగా పరిష్కరింప వలసినదని హైదరీగారిని కళాశాలాధ్యక్షులు ప్రార్థించిరి

హైదరీగారి జవాబు

సర్ అక్బర్ హైదరీగారు ఉర్దులోనే జవాబిచ్చిరి. ఇంటర్మీడియేటు కళాశాలవారు వారి బాధ్యతల విషయమున చాలా జాగరూకులుగ నుండవలయుననియు, విద్యార్థులును వారికిబోధచేయ వలసిన ఉపాధ్యాయులును ఒకరిసంఖ్యకు తగినటు రుండవలెననునది అట్టి జాగ్రత్త పడదగిన విషయములలో చాలాముఖ్యమైనదనియు వారుచెప్పిరి. సంస్కృతాంధ్రోపన్యాసకుల నేర్పాటు చేయవలసి, అవసరము చాలాముఖ్యమని వారు కళాశాలాధ్యక్షులతో నేకీభవించిరి. దానికి కారణమునకూడ జెప్పిరి. ఇంటర్మీడియేటు కళాశాలస్థానిక భావలను వృద్ధిచేయవలయును వరంగల్లు ప్రాచీనము నుండి విజ్ఞానమున గణనకెక్కినది యగుటచేత ఆవిషయమున తోడ్పడెదనని సర్. అక్బరుగారు వాగ్దానము జేసిరి. అఖరున సర్. అక్బర్ గారు కళాశాల జూపిన యభివృద్ధిని మెచ్చుకొని జయముగాంచిన విద్యార్థులకు బహుమతులను పంచిపెట్టిరి. కళాశాలస్కౌటులు సంస్థానగీతమును పాడుటతో అంతయు పూర్తియయ్యెను.

గోలకొండ పత్రిక

(శ్రీముఖనామ సం॥ పుష్య శు॥ ౧౩

గురువారము

సహీఫాకు ధన్యవాదములు

సహీఫా దినపత్రిక హైదరాబాదు నగరమునుండి వెడలుచుండునది పాఠకులకు తెలిసియుండవచ్చును ప్రతిదినము మంచి రంగురంగు కాగితములతో సూక్ష్మాక్షరములతో సగము ప్రకటనలతో సుమారు నాలుగు పుటలైన కల్గి పాఠకుల కరముల నలంకరించుచున్నది. అందుకొఱకే దీనిపై ప్రభుత్వమువారు మోహము చెందినట్లున్నది. ఇదివరలోనే దాని ప్రతు లనేకములు కొనుచున్నారు. మరల విద్యాశాఖాధికారి సిఫారసును పొంది వారి కోరికపై గిగి పత్రికలకు పత్రిక ౩౬ రూపాయీల ప్రకారము కొనటకై మంజూరీ అయినది వినుటకు సంతసించి సహీఫాసోదరునికి (ము బారక్బాద్) ధన్యవాదము లిచ్చుచున్నాము. ఫీలన ఇన్ని స్థానిక పత్రికలలో నీయొక్క పత్రికయే విద్యాశాఖాధ్యక్షులకు పసందైనదంటే మా సోదరపత్రికయందెట్టి విద్యావైజ్ఞానిక నైతిక సారస్వత భాషాభివర్ధక విషయములుండునో యూహింపుడు. నాజింసాహెబుగారు దీనినే పసందుచేసినారనిన నది సామాన్యవిషయమా మరియు పత్రికయందా చాల కొలదిపాటిదే యైనను సుమారు మూడంతలచందానిచ్చి (౩౬ రూపాయిలు ప్రతికి సుమా) కొనట యనునదియు ప్రశంసనీయము కాదా మనరాష్ట్ర విద్యాభివృద్ధికి పత్రికాపఠనము చాల ముఖ్యమైనదని పాండిత్య శౌండీర్యులైన మన మాననీయులైన నాజంసాహెబులవారు చెప్పకయే చెప్పుచున్నారుకదా! మొత్తముపై గిగి పత్రికల్కకే సాలీనా ౧౯౪౦ రూపాయిలిచ్చుచున్నది. ఇదివరలో నెన్ని పత్రికలను నాజింసాహెబుగారు సిఫారసు చేసినారో తెలియదు. మా ప్రభుత్వప్రకటన శాఖవారు చాలమంచివారు. పదడిగిన తక్షణమే యీవిషయమును విచారించి జవాబుచెప్పుదురు. అందుచేతనే వారిని విచారించుచున్నాము సహీఫాపత్రిక లిదివరకెన్ని శోధనతో కొనుచున్నారు అదేవిధమున నితర పత్రికలకెంత సహాయము జరుగుచున్నదో, తెలుప ప్రార్థితులు. మొత్తముపై భాయ్ సహీఫా! నీవు ధన్యుడవు కడుంగడు ధన్యుడవు.

స్థానిక వార్తలు

గాంధి ఠాకూరులను చూచినారా

—

యూరపులో అడుగబడుప్రశ్న

—

డిసెంబరు ౨౧ వ తేది గురువారము సాయంకాలము హయిదరాబాదు సిటికాలేజి భవనములో రవీంద్రనాథ ఠాకూరుగారిని, శ్రీమతి సరోజినీదేవి సత్కరించుటకుగాను సభజరుపబడెను సరోజినీదేవి అధ్యక్షతవహించెను కాలేజి ప్రిన్సిపాలు యస్ యమ్, అజమ్‌గారు ఠాకూరుగారికిని, సరోజినీదేవికిని స్వాగతమొసగుచు నుపన్యసించిరి అంతకుముందే విద్యార్థియొకడు తనచేరచింపబడిన పద్యాత్మకమైన ఠాకూరుగారిస్తోత్రమును చదివెను ప్రిన్సిపాలుగారి యుపన్యాసానంతరము సరోజినీదేవి ప్రారంభోపన్యాసము నిచ్చెను అంతట ఠాకూరుగారు నవీన విద్యాపద్ధతి వ్యర్థమైనదను విషయముమగూర్చి యుపన్యసించిరి మరల సరోజినీదేవి అంత్యోపన్యాస మిచ్చిన తరువాత హయిదరాబాదు విద్యాశాఖాధికారియగు ఉపన్యాసకులకును అధ్యక్షునికిని కృతజ్ఞతా వందనములజెప్పి సభ ముగించెను, వారివారి ఉపన్యాసముల ముఖ్యాంశములు క్రింద తెలుపబడుచున్నవి

యస్. యం. అజంగారు

మనము మన అతిథులగు డాక్టరు రవీంద్రనాథ ఠాకూరుగారికిని శ్రీమతి సరోజినీదేవికిని స్వాగతమిచ్చుటకై యిచట కూడియున్నాము అని అజంగారు చెప్పునప్పునప్పటికి సభలోనుండి యొకరు ,,ఆమె అతిథికాదు?” అని అరచిరి సభయందు విశేషముగా నుండువారు హైదరాబాదు ఉపాధ్యాయులును సిటీకాలేజి ఉపాధ్యాయులును, విద్యార్థులును అయియున్నారు? హైదరాబాదు ఉపాధ్యాయులందరు తమ లోపములవల్లను అనుభవముకల్గిన నిగర్వులై ప్రపంచమంతటికిని గురువగు ఠాకూరుగారిని దర్శించుట ఎంతయు యుక్తముగ నున్నది ఠాకూరుగారి ఉపన్యాసములను ముఖ్యముగా సహజగురుడని గ్రహించియుందురు ఠాకూరుగారు బాలురను వృద్ధులనుగూడ ఆదర్శములతో మంత్రబద్ధులను గావించినట్లు మరి ఎవరికిని చేతగాదు ఇండియా ప్రాచీనకాలములో ఆధ్యాత్మికముగ నెంత ప్రాముఖ్యత వహించియుండినను ఆది పాశ్చాత్యులనుండి నేర్చుకొనదగిన మంచివిషయమెంతోగలదు అట్లే పాశ్చాత్యులు వినోదవిషయములయందు ఎంత ప్రసిద్ధులైనను ప్రాచ్యులను వారు నేర్చుకొనవలెను ఠాకూరుగారు అంతర్జాతీయ సౌభ్రాతృత్వమునకుగాను పాటుపడుచున్నారు జాతీయతలేనిది అంతర్జాతీయతను సాధింపజాలము ఠాకూరుగారు ఇండియాయొక్క ఆత్మస్థితిని నిర్మించుచున్నారు గనుక వారిని వమ్ము కమంచిరి.

ఠాకూరు, గాంధి

ఇండియాయొక్క గౌరవమును వృద్ధిచేయుటకు గాంధి ఠాకూరుగార్లు చేసినంతపనిని, మరియే యిద్దరు భారతీయులుగాని చేసియుండలేదని అజంగారి అనుభవము ౨౦ ఏండ్లక్రిందట అజంగారు ఇంగ్లండులో చదువుచుండినపుడు అచటి భారతీయ విద్యార్థులు తాము చానిసలనియు నీచులనియు తలచుచుండిరి. అప్పుడు దక్షిణాఫ్రికా ఉద్యమము సాగుచుండెను. భారతీయులు నగరము మెరటువారుగా తలచబడుచుండిరి ౨౦ ఏండ్లలో గాంధిగారును ఠాకూరుగారును భారతీయులకొక నూతనగౌరవమును కల్పించిరి. నాలుగేండ్లక్రిందట అజంగారు మరల యూరోపుకు పోయియుండినపుడు అచటి యూరపీయులును అమెరికనులును వారితో సరిసమానముగా కలిసి ఆదరించి “గాంధిగారును, డాక్టరు ఠాకూరుగారును మీకు తెలియునా” అని అడిగిరి.

సరోజిని దేవినిగూర్చి విశేషముగా ప్రశంసింపబడినది ఆమెపుట్టుకతోనే హైదరాబాదీయురాలు డాక్టరు ఠా-

[illegible] అయితే హైదరాబాదులోనే [illegible] తెలియును, [illegible] విద్యార్థిగా నుండెను. [illegible] ప్రశంసింపుట [illegible] హిందూమహమ్మదీయ దేశభాషను [illegible] ఉపాధ్యాయులను విద్యార్థులను [illegible] మన్నించుచున్నారు.

సరోజినిదేవి ప్రారంభోపన్యాసము

సరోజినీదేవి చిన్నతనములో మంచి విద్యార్థినికాదు. పరిపూర్ణ బోధకశక్తియు ఆమెకులేదు ఇట్లు ప్రపంచగురువగు ఠాకూరుగారిప్పు ఉపన్యాస సందర్భమున అధ్యక్షత వహించుటకు ఆమెకు అర్హత లేదన్నను ఒకవిధముగ ఆమెతండ్రి హైదరాబాదులో మొట్టమొదట యిప్పటిపద్ధతి యింగ్లీషు విద్యకు పునాదివేసిన వారగుటవలన ఒకవిధముగా అర్హత గలదు అజంగారు తెల్పిన వాగ్దానము—ఈ తరపు ఉపాధ్యాయులను విద్యార్థులను హిందూ మహమ్మదీయ కళాశాలలో పొందవలెనని—ఇండియాకు చెప్పిచేయబడిన వాగ్దానము హైదరాబాదు నగరము వివిధ భేదములు సమన్వయమగు చోటు ఠాకూరుగారి విద్యాపద్ధతి మానవులందరు ఒకటే అను సిద్ధాంతముపై ఆధారపడి యున్నది ఠాకూరుగారు తాము వృద్ధులని చెప్పెదరు, అయితే ఉత్సాహమందును, మానవులందరు ఒకటిగా నుండవలెనను కోరిక మొదలగు విషయములలో బాలుడు యువకులే

ఠాకూరుగారి యుపన్యాసము

ఠాకూరుగారి బాల్యములో తమకు చదువుచెప్పు ఉపాధ్యాయుడు ఆత్మ పరితృప్తిని కలిగింపజాలనందున క్లాసు లకుపోక విసిగి వేసారగా తుదకు జీవితస్థలమే యొకటి మన స్సున గోచరించెను ఈకాలపు విద్యాపద్ధతి, పరీక్షల ఏర్పాట్లు యివి బంధకములుగాను భారములుగానుండి విసుగెత్తించుటచే జాతీయ విద్యాసంస్థలు నెలకొల్పబడు చున్నవనియు అయితే నవీన విద్యాపద్ధతి పాశ్చాత్యమును పంపివేసినందున ఆట్టి సంస్థలను నిర్వహించుట కష్టమగుచున్నదనియు ఠాకూరుగారు చెప్పిరి తత్వశాస్త్రము భౌతిక శాస్త్రము మున్నగువాటితోకూడ సంగీతము మొదలగు లలితకళలను బోధింపవలెను

అలీ అక్బరుగారు

కట్టకడపట అలీ అక్బర్‌గారు ఠాకూరుగారికిని సరోజిని దేవికిని కృతజ్ఞతల నర్పించిరి

ప్రకటన

—

ఇందువలన తెలియపరచుట ఏమనగా ఇదివరకు దాదస్తరం పఫాయిబల్దాలో కమీషనరుగారి సాన్నిధ్యమునకు ఈ దిగువ ప్రకారము సామాను కొనవలసియున్నది. ఈ దిగువ వస్తువులు కలవారు ౨౦ బహమన్ ౧౩౪౩ ఫ.లోగా ఆయావస్తువుల ధరలను తెల్పవలసి ఉండును. సామాను నమూనా చూడ తలచువారు తామూరాతు సేగాలోచూచిన తేటపడగలదు.

- ౪౨ కుర్చీలు [మధ్యకొంచెము వెడల్పుగలవి]
- ౧ స్పెషల్ నెంబరు [౭ ౫ x ౪]
- ౧ కుర్చీ రిజర్వుడ్డు [మీరు మజిలిస్‌గారికి]
- ౨ మేజా [౭౦ ౨౭ x ౪౨]
- ౨ మేజా [౭ ౭ x ౨-౬ ౭౦]
- ౬ కొద్దిపాటి కుర్చీలు
- ౧౮ బెంచీలు [వెనుక ఆనుకొనుటకు వీలైనవి] [౭ ౬ x ౧౪]

మౌల్వీ మొహమదు అలీషాబు

యల్. సి. ఫి.

[illegible]

మొట్టమొదటి హైదరాబాదు కార్పొరేషను సభ

ప్రభువుగారికి కృతజ్ఞత

క్రొత్త చట్టము ప్రకారము ఎన్నుకొన్న సభ్యులలో గూడిన 'హైదరాబాదు' కార్పొరేషను యొక్క మొట్టమొదటి సభ డిసెంబరు ౨౮ వ తేది (బహిమన్ ౨౧ వ తేది) రాజకీయ మంత్రివర్యులగు నవాబ్ మెహిదియార్ జంగ్ బహదర్ గారి అధ్యక్షత్వమున జరిగెను.

గౌరవ కార్యదర్శియగు రాజా త్ర్యంబక రాజు ఆసభలో ఎన్నుకొనబడిన సభ్యులుండుటచే అది చారిత్రికముగ చాల ముఖ్యమైనదని చెప్పి ప్రస్తుత పురపాలక సంఘశాసనము ప్రభుత్వమువారి అంగీకారము బడసిన పుట్టుపూర్వోత్తరములను రసవరితముగా వర్ణించిరి.

అంతట నవచట్టమునకు తమ అమోదము నిచ్చినందుకు మ ఘ వ నిజాం ప్రభువుగారికి కృతజ్ఞత సూచించుచు అబుల్ హసేన్ సయ్యదలీ గారు ఒక తీర్మానమును ఉపపాదించిరి ఉపపాదించుచు వారు ఇట్లు నగరాభివృద్ధి చేయుటకు మార్గ మేర్పరుప బడినందుకు ప్రభువుగారి ఔదార్యమును దీర్ఘదర్శిత్వమును స్తుతింపవలెననియు ఈ క్రొత్త చట్టము జనసామాన్యమునకు చాలా ప్రయోజనకారియనియు చెప్పిరి తీర్మానమును అందరును నిలుచుండి ఆమోదించిరి

ఉస్మానియా పట్టభద్ర సంఘము

ఈమధ్య ఉస్మానియా పట్టభద్ర సంఘము సభచేసి హైదరాబాదు నగరములో వివిధ స్థలములలో ప్రజలకు విజ్ఞాన హేతువులగు విషయములతో క్రొత్త మునిసిపలు చట్టమును వ్యాఖ్యానము చేయుటకుగాను ఉపన్యాసములను జరిపించవలసినదిగ తీర్మానించెను

ఒక 'సహీఫా'కు రూ ౩౬ లు

విద్యాశాఖవారి చందా

మ ఘ వ నిజాం ప్రభుత్వముయొక్క విద్యాశాఖవారు ఉర్దూ దిన పత్రికయగు 'సహీఫా' ఒక్కొక్కటింటికి రూ ౩౬ ల సంవత్సర చందాచొప్పున ౫౫ ప్రతులకు ౩ సంవత్సరములకు చందాదారులైనారని తెలియుచున్నది

—మి శటిన్

రాకపోకలు

మౌల్వీ మహమ్మదు అహమదు సా॥ ప్రాజం తపాల శాఖ] గారు బొంబాయి వెళ్లియుండిరి వారు దయచేయునని ఇప్పుడు పుకారుబడిన ఇనస్పెకు వాయిలు నాజముగార్ల దృష్టిలో పైవదని ఉ డిగలరు

౨౧ జమాదిలాఖర్ నాడు శ్రీయుత అర్మిస్ట్రాంగు [ప్రధాన ఇంజను] కోశ్యాల] గారు యిల్లెందునకు, శ్రీయుత బక్టుక్ [నాజం ఖుష్యా] గారు అంకల్యాయకి క్రిస్మస్ సెలవుల వలన దయచేసినారు

ఔరంగాబాదు టూర్నమెంటు

ఈసంవత్సరము అనగా సన్ ౧౩౪౨ ఫ ఉస్మానియా కళాశాల ఔరంగాబాదు యొక్క టూర్నమెంటు డిసెంబరు సెలవులలో జరుగు యేర్పాట్లు పూర్తిజేసుకొని రజాము సెలవులచే అపబడెను

ఇంపీర్యల్ బ్యాంకు డబ్బు అపహరించినవారికి రిమాండు జేలు విధించిరి

డబ్బును అపహరించుట

సన్ ౧౩౩౯ ఫసలీలో జిల్లా ఆత్రాఫుబల్దాకు సంబంధించిన డివిజన్ షర్కియొక్క న్యాయస్థానమున పోతదారీ పేశాలో పనిచేయుచున్న అబుల్ కరీం అను నేమాస్తా కోశ సంబంధించిన సొత్తులబత్తా బాద్నైనా మొదలగు డబ్బు కొంత రూపాయిలు గుమాస్తాకు వశపరచిరి అట్టిడబ్బును అపహరించుకొని పలాయనమైనందున మధిలీపట్నాపు ఖుష్యా సదరు సబ్ ఇన్స్పెక్టరు అగు రసూల్ ఖాను గారు గుమాస్తాను అరెస్టు చేసి వారిద్వారానే న్యాయస్థానము నగరమున నేరస్తుని బుజావుపరచిరి నేరస్థుని ౫ వేయిల రూపాయల జామీనుపై విడుదలచేసిరి అటుకేసు మేజస్టేటు [అవ్వలు] గారి సాన్నిధ్యమున తీర్పుకొగలదని తెలియుచున్నది

డ్రైవరు కేసు

జిల్లా మెదకులో హజరతు బాబా షరీఫుద్దీన్ సా॥ కొండుపైన గోదాసు చంద్రయ్యా రాములు ఇరువురు బండ్లను తోలుకొని పోవుచుండిరి బండ్ల వెనకనుండి పెద్దిగాడు అను యువకుడు పోవుచుండెను మహమ్మదు మహమూదు అను ౨౧౧౭ నెంబరుగల మోటారు డ్రైవరు తనమోటరు అతివేగముగా తప్పుత్రోవనుంచి నడిపించుకొని పోవుటచేత పెద్దిగానికి డీకొని పెద్దిగాడు క్రిందబడెను పైనుండి మోటారు వెళ్లిపోయెను పెద్దిగాడు వెంటనే మరణించెను నేరస్థుని మెదకు పోలీసువారు అరెస్టుచేసి సెక్షను ౨౦౫ [తాజీరాతు ఆసీఫా] ప్రకారం నేరస్థుని న్యాయస్థానమున రుజువుపరిచినారు

స్వామిశ్రద్ధానంద స్మారక సభ

సెక్రెటరీ ఆర్యసమాజమువారు ఇట్లు తెల్పుచున్నారు

స్వర్గీయులగు శ్రీస్వామి శ్రద్ధానంద స్వాములవారి స్మారకసభ ౨౨–౨౩–౨౪ డిసెంబరు ౧౯౩౩ తేదులకు సరియైన ౨౮–౨౯–౩౦ బహమన్ ౧౩౪౨ ఫ బుధ–శుక్రవారములయందు ప్రతిరోజు ఉదయం ౭ గంటలనుండి ౯ గంటలవరకు సాయంత్రం ౫ గంటల నుండి ౯ గంటలవరకు రెసిడెన్సి బజారులో చేరిన ఆర్యసమాజ మందిరములో జరుగగలదు గాన ఎల్లరును విచ్చేయ ప్రార్థితులు.

భార్య ముక్కు కోయజూచుట

సికింద్రాబాదులో నివసించు రాజయ్యయను ౨౦ ఏండ్లవయసుగల యువకుని భార్య రాజమ్మయను ఇంటికలతలవలన పోరాటములు రాగా డిసెంబరు ౧౯ మంగళవారమునాడు రాజయ్య రాజమ్మముక్కు కోసివేయుటకై కత్తిదూసెను ఇంతలో ఆమె అరవగా చుట్టుపక్కలవారు గుంపుచేరిరి. ఇంతలోగానే రాజమ్మ అరచేతిలో కత్తిగాటు లోతుగా ఏర్పడెను పోలీసులకిది తెలియగానే వారు అచ్చటికిపోయి రాజయ్యను కైదు చేసి ఆస్పత్రికి గొంపోయిరి గాయ పోలీసులు వశము చేసికొనబడెను పరిశోధన జరుగుచున్నది

శ్రీ చెన్నకేశవ స్వామి కోవెలలో ధనుర్మాస వైభవము

(చెంచలగూడెం)

(ఒక విలేఖరి)

శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయములో ప్రతిదినము పెరుమాండ్ల ఆరాధన సమయమున గ్రామనివాసులగు చిన్నలు పెద్దలు అందరును పరిశుభ్రముగా విచ్చేసి భయ భక్తులతో పెరుమాండ్లను సేవించుచుందురు బాలికలు మంగళహారతులు తీసుకొనివచ్చి శ్రీ చెన్నకృష్ణుని విషయమై శ్రీరంగాదేవి విషయమై మంగళ హారతులు పాడిన తదనంతరము తీర్థప్రసాదముల స్వీకరించి జై జై శబ్దములచే వారివారి గృహములకు పోవుదురు ఆపెరుమాండ్ల దివ్యమయిన ప్రభావము ప్రతివిషయము దినదినాభివృద్ధి బొందుచు శ్రేయుతులు దువ్వల చెన్నకృష్ణయ్యగారు సదా ఇట్లు జరుపగలందులకు ఉప్పు కొనగలరని కోరుచున్నాను వీరికీర్తి యా చంద్రతారకముగా యుండుగాక

ప్రభువుగారి ప్రయాణము

మ ఘ వ, నిజాంప్రభువుగారు రాబోవు ఫిబ్రవరిలో బొంబాయికి పోయెదరు. అక్కడ ౨ లేక ౩ వారములుందురు అప్పుడు బొంబాయిలో తమ భవనమగు "నేపియర్ హౌసు"లో నుందురు వారిదివరకు బొంబాయిపోయి ౧౯ ఏండ్లయినది.

హైదరాబాదు ప్లీడర్ల సంఘము

గతవారములో ఏ. యస్. యం. అస్కారిహుసేన్, బారిష్టరుగారి అధ్యక్షత్వమున హైదరాబాదు ప్లీడర్ల సాంవత్సరిక సభ జరిగెను. క్రిందివారు ఒచ్చుచున్న సంవత్సరమునకు ఆఫీసుబేరర్లుగా ఎన్నుకొనబడిరి —

యస్. యం. అస్కారిహుసేన్ (అధ్యక్షుడు), పండిత్ గోపాలరావు, అడ్వొకేటు (ఉపాధ్యక్షుడు) యస్. యం. అబ్దుల్లా సుల్తాని (కార్యదర్శి) పండిత జనార్దనరావు సహాయకార్యదర్శి), పండిత గోవిందదాస్ మెహతా (కోశాధ్యక్షుడు) దామోదరరెడ్డి, వారట్లా గ్రంథాలయ పరిపాలకుడు).

ఈ క్రిందివారు కార్యనిర్వాహక సంఘ సభ్యులుగా నెన్నుకొనబడిరి —సయ్యద్ నబీర్ హుసేన్, అమీరుల్లా సిద్దికీ, వినాయకరావు, అబ్దుల్ రహీం, లక్ష్మణరావు మనోహరప్రసాద్ శ్రీనివాసాచారి పండిత గణపతిరావు, యస్. సిరాజిల్ హసన్ తిర్మిజి, పండిత శ్రీపతిరావు, నరహరిరావు, ఖలీలుజ్జమన్ అబ్దుల్ హఫీజ సయ్యదలి, అక్బర్ అలీఖాన్. జహంగీర హుసేన్, లక్ష్మీనరసయ్య, పండిత కాశీనాథరావు.

జాగీర్దార్ల సభ

ఈమధ్య సెలెక్టు కమిటీచే సవరణ చేయబడిన ఆబ్కారి రెగులేషన్లను గూర్చి చర్చజేయుటకై హైదరాబాదు నగరమున ముర్లీధర్ బాగులో 'నోబిల్సుక్లబ్బు'లో జాగీర్దార్లసంఘము సభచేయగలదని అనుకొనుచున్నారు.

శెట్టిగారు సిక్కుయొక్క లంజను ప్రేమించుట

డిసంబరు ౧౮ సోమవారమునాడు, సాయంకాలము అఫ్జల్‌గంజ్ పోలీసులు సాయుధుడగు నొక సిక్కును ౨౫ ఏండ్లవయస్సుగల హిందూ యువతి నొకతెను అరెస్టుచేసిరి, రెండేండ్లక్రిందట అవితంతు యువతి సిక్కు ఉందు యుక్తురాలైనప్పటికి తన విలసించుచు సిక్కుతో వ్యభిచారము చేయుచుండెను. పోయిన అక్టోబరులో సిక్కు ఏదో పనిబడి బొంబాయికిపోగా ధనికుడగు హిందూ షరాబు ఆవితంతువును ప్రేమించి తన యింటికి గొనిపోయి రూ ౧౫౦౦ ల విలువగల సొమ్ములను యిచ్చెను, సిక్కు బొంబాయి నుండి డిశంబరు ౪ వ తేది యింటికివచ్చి జరిగినదాని నరసియు,బలిమిగొని ఆ షరాబు యింటికిపోయి యువతిని తనవెంట రమ్మనెను, యువతి అంగీకరించెను షరాబు తనసొమ్ములు కూడా పోవుచున్నవని సొమ్ములను వాపసు ఇయ్యవలసినదిగ కోరెను సిక్కు యివ్వనవసరం లేదని చెప్పెను. అందువల్ల సిక్కునకు వర్తకునకును పోరాటము వచ్చెను అదెప్పటిలో వర్తకునికి గాయమయ్యెను. పోలీసులు సిక్కును, యువతిని అరెస్టుజేసిరి. వర్తకుడు చికిత్సకై ఉస్మానియా జనరలు ఆసుపత్రికి గొనిపోబడెను.

హైదరీగారి ప్రయాణము

సర్ అక్బర్ హైదరీగారు వరంగల్లునుండి డిసంబరు ౧౯ వ తేది హైదరాబాదుకువచ్చి ౨౪ వ తేదీ బొంబాయికి పోయిరి వారచట కొన్ని వారములుందురు.

యువరాణిగారి రాక

సాహెబ్‌జాది దుర్రె షెవర్, సాహెబ్‌జాదా నవాబ్ ఆజంజా బహద్దర్ యువరాజుగారి సతి (యువరాణి) జనవరి ౨ వ తేది పుత్రునితో కూడ హైదరాబాదుకు వచ్చునని అనుకొనబడుచున్నది. వారు వచ్చినరోజు బీదలకు మిఠాయి, గుడ్డలు పంచిపెట్టవలసినదిగ ఆజ్ఞాపించుచు ఒక ఫర్మాను జారీచేయబడినది. అందుకు అవసరములగు ఏర్పాట్లను చేయుటకును యువరాణిగారికిని వారి పుత్రునికిని తగిన స్వాగతమిచ్చు ఏర్పాట్లను చేయుటకును కమెటీ యొకటి ఏర్పాటుపబడినది. యువరాణిగారి తండ్రియగు అబ్దుల్ మజీద్‌గారు యువరాణితోడ హైదరాబాదుకు వచ్చెదరని ఊహింపబడుచున్నది.

సెంట్రలు బ్యాంకు శాఖలు

"సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడ్" యొక్క శాఖలు నిజాంగారి రాజ్యములో లాతూరు ఔరంగాబాదు, రాయచూరులలో స్థాపింపబడినవి ఆ బ్యాంకులలో అన్నివిధముల బ్యాంకింగు పనులును చేయబడును

కపురతల సంస్థానము

ఇతర సంస్థానములలోకంటె ఎక్కువ ఎన్నికలపద్ధతి

కపూరతల సంస్థాన మహారాజు తనప్రజలకు కొన్ని విషయములలో ఇతర సంస్థానములలో కంటె ఉదారమైన క్రొత్త రాజ్యాంగ సంస్కరణలను అనుగ్రహించినట్లు ఆసంస్థాన ప్రధాన మంత్రివలన అసోసియేటెడ్ ప్రెస్సు ప్రతినిధికి తెలిసినది. ఈ నూతన సంస్కరణల ప్రకారము ౪౫ మంది సభ్యులుగల శాసనసభయొకటి ఏర్పాటు చేయబడును. అందు ౩౦ మంది ఎన్నుకొనబడుదురు. ౧౫ మంది ప్రభుత్వముచే నియమింపబడుదురు. ఎన్నికలపద్ధతి సంయుక్త నియోజకవర్గపద్ధతి. యుక్తవయస్సువచ్చిన ప్రతి పురుషునికిని వోటిచ్చు హక్కుకలదు. ప్రభుత్వము నియమించువారిలో ఇద్దరుస్త్రీప్రతినిధులును, ప్రత్యేక విభాగముల (స్పెషల్ ఇన్టరెస్ట్స్) యొక్కయు, సంస్థానాధికారుల యొక్కయు ప్రతినిధులుగా ఇద్దరు అనధికారులును ఉందురు.

దివానీ విషయములలోను ఫౌజ్దారి విషయములలోను శాసనములను చేయుటకు ఆసభకు సంపూర్ణాధికారముండును. కాని శాసనము కాబోవునవి సభవారి అంగీకారము బడసినపిమ్మట మహారాజుగారి అంగీకారమును పొందవలెను. తర్వాత అది శాసనమగును. సంస్థానాదాయ వ్యయములలో సంవత్సరమునకు సుమారు ౨౦ లక్షలవరకు సభవారి అంగీకారమునకు లోబడియుండును. సుమారు ౧౫ లక్షలు సభవారి వోటు అధికారమునకు లోబడియుండదు ఈ రెండవమొత్తము మహారాజుగారి సొంతము.

ప్రభుత్వపు ఖర్చుకు కోరబడిన ద్రవ్యమును మంజూరిచేయుటకును నిరాకరించుటకును గూడ శాసనసభకు అధికారము ఉండగలదు. అయితే మహారాజుగారు శాసనసభ నిరాకరించినమంజూరీని ఆమోదించుటకు అధికారము గల్గియుందురు. శాసనసభ యిద్దరు మంత్రులను ఎన్నుకొనగలదు. ప్రజాక్షేమకరములగు ప్రభుత్వవిషయములు — వ్యవసాయము, సహకారసంఘములు, ధర్మాదాయములు, గ్రామపంచాయతులు, విద్య ఆరోగ్యము మొదలైనవి ఆమంత్రుల పరిపాలనాధీనమైయుండును. ఈమంత్రుల జీతములను శాసనసభవారు ఓటుచేయవచ్చును. మంత్రులలో విశ్వాసములేదను తీర్మానమును సభవారు ఆమోదించినపుడు ఈమంత్రులు రాజీనామా నీయవలసియుండును. తక్కిన మంత్రుల జీతములను ఓటుచేయుటకు వీలులేదు.

రాజ్యాంగ సంస్కరణలు డిసంబరు ౨౨ వ తేదిన కపూరతల సంస్థాన మందంతటను బ్రాడ్‌కాస్ట్ ద్వారా వ్యాప్తిచేయబడినవి. ఎన్నికలు రాబోవు ఫిబ్రవరిలో జరుగును. శాసనసభ మార్చి మొదటి వారములో సమావేశమగును. ప్రధానమంత్రి అధ్యక్షుడుగా నుండును.

మిద్దె ఇల్లు అమ్మకం

హైదరాబాద్ దక్కన్ - తోపులాబజారులో - మంగ్లియాతన్ల ముస్లీల బిల్డా - దారుస్సాతద్దర్ నెం ౪-౨౪౦.

ఆంధ్రదేశమునకు మహాత్ముని రాక

జోర్నకల్లుస్టేషనులో నేడు ౨౦౦౦ లు జనులు

(మా విలేఖరి)

[illegible]

[illegible]

[illegible]

మహాత్ముని పలుకులు

(౧) [illegible]

(౨) [illegible]

(౩) [illegible]

(౪) [illegible]

[illegible]

(౫) [illegible]

[illegible]

మహాత్మునికి మదరాసులో అఖండ సత్కారము

గాంధిమహాత్ముడు డిసెంబరు ౨౦ వ తేది మదరాసు చేరిరి. వారు సెంట్రల్‌స్టేషనుకు చేరుటకు చాలాముందుగానే స్టేషనులోను, స్టేషనుకుపోవు మార్గము లన్నిటిలోను ఎటుజూచినను జనుల తలలే ఒకటే ప్రవాహముగా కనిపించుచుండెను. మహాత్ముడు బేసిన్‌బ్రిడ్జి జంక్షనువద్ద దిగినపుడు మద్రాసు అస్పృశ్యతా నివారణ సంఘము యొక్క అధ్యక్షుడగు భాష్యం అయ్యంగారును, నిమ్నజాతి నాయకుడగు ఆర్. యస్. శ్రీనివాసన్ గారును, కె. నాగేశ్వరరావుగారును, డాక్టరు వరదరాజులు నాయుడుగారును, కజన్సుసతియు, యాకూబ్ హాసేనుగారును స్వాగతమిచ్చుటకు వచ్చియుండినవారిలో ముఖ్యులు.

గాంధిగారు దిగిన వెంటనే వారికక్రమంతయు పూలమాలలతో నిండిపోయెను. అంతట వారు సిద్ధముగానున్న మోటారులో నెమ్మదిగా జనమధ్యమున ఊరేగింపబడిరి. చాలాసేపటివరకు ఒండు రోడ్డులో నడుపనియ్యబడలేదు. నగరకోత్వాలును, నాయబుకోత్వాలుగారును స్వయముగా వారేను యేర్పాట్ల నన్నిటిని తనిఖీచేయుచుండిరి.

గాంధిగారు మోటారులో రిప్పన్‌భవనము చేరినపిమ్మట వారికి మదరాసు కార్పొరేషను తరఫున మేయరుగారు లాడ్జ్ దొరగారు విసతిపత్రము వెండిపేటికలోపెట్టి సమర్పించిరి. దానికి మహాత్ముడు తగువిధమున జవాబిచ్చెను.

అంతట గాంధిమహాత్ముడు కాంగ్రెసుభవనమునకు మోటారులో పోయెను. అక్కడ అఖిలభారత ఖాదీప్రదర్శనోత్సవ ప్రారంభము చేసెను. అనుబంధముగ దక్షిణహిందూ దేశ భాషాభివృద్ధి సంఘవమైనుండి దాని అధ్యక్షులగు జమాలు ?హమ్మదుగారు విసతిపత్రము సమర్పించిరి. దానికి గాంధిమహాత్ముడు తగు సమాధానమిచ్చుచు భాషకు హరిజనులకు సంతోషమునిచ్చు దానినిగా ప్రశంసించిరి. ఈ ప్రదర్శనమునకు ఇండియాలో అన్నిస్థలములనుండియు ముఖ్యముగా మైసూరునుండియు ప్రదర్శింపదగిన వస్తువులువచ్చియుండెను.

డిసెంబరు ౨౦ సాయంకాలము మద్రాసులో విద్యార్థులు గాంధిమహాత్మునికి మిద్దెపై యేటసలో విసతిపత్రము సమర్పించిరి. విద్యార్థులు తమతీరిక సమయములలో హరిజనోద్ధరణముచేయవలసినదని మహాత్ముడు సలహానిచ్చెను. ఉపన్యాసాంతమున విసతిపత్రమును వేలమువేయగా ఒక అమ్మ రెండుబంగారు గాజులనిచ్చి కొనెను.

మధ్యాహ్నము మహాత్మునికి తీరికలేకుండ కార్యక్రమముండెను, మహిళాభారత సంఘ (ఉమెన్సు ఇండియా అసోసియేషను) సభ అందులో ముఖ్యమైనది సభవారు మహాత్మునికి మరగంలను కొన్ని ఆభరణములను యిచ్చిరి. మహాత్ముడు ఆసభలో ఉపన్యసించుచు స్త్రీలు ఎక్కువతక్కువ అను భేదము నంతే మాత్రము మనస్సులోనుంచుకొనరాదని చెప్పెను.

౨౧ వ తేది మహాత్ముడు హరిజననివాసములనన్నిటిని దర్శించెను, మార్గముపొడవునను హరిజనులు గుంపులు గుంపులుగా వారిదర్శనార్థమై కనిపెట్టుకొనియుండిరి.

౨౨ వ తేది మహాత్ముడు పెరంబూరుకు పోయినప్పుడు ౧౫ వేలమందికి పైగా జనులువారి దర్శనార్థమై ఉత్సాహముతో గుమిగూడి గౌరవించిరి. పెరంబూరులో వారికి విసతిపత్రమును కొంతద్రవ్యమును ఒకవెండిగిన్నెయు ఒసంగబడెను. అయితే మైదానములో జనము నిగ్రహింపరానిదగుటచే ఉపన్యాస మీయబడలేదు. వెండిగిన్నె రు ౧౫ లకు వేలము వేయబడెను. తర్వాత గాంధిగారు పెరంబూరు లేబరుయూనియను కార్యస్థానమును దర్శించి వాడియాపార్కులో బిసెంటమ్మగారి చిత్రమునకు ప్రకాశోత్సవము జరిపిరి. లేబరు యూనియనువారు విసతిపత్రమును ద్రవ్యమును సమర్పించిరి. ఆరోజంతయుకలసి రు ౩౮౦౦ వసూలయ్యెను.

౨౨ వ తేదినాడుగూడ గాంధిమహాత్మునికి తీరికలేకుండ పనియుండెను. ఉదయమువారు జార్జిటౌనుకుపోయి అనేకసంఘములనుండి స్వాగతపత్రములను ద్రవ్యములను పొందిరి. మదరాసులోనుండు గుజరాతి, సింధీమార్వాడీ వ్యాపారస్థులు కూడ ప్రత్యేకముగా విసతిపత్రములను ద్రవ్యమును సమర్పించిరి. వారికి అనేకవస్తువులుగూడ బహూకరింపబడెను, రూ ౫౧ ల విలువగల వెండిగిన్నెయొకటి బహూకరింపబడగా అదివేలము వేయబడెను రూ ౧౨౫ లకు కొనబడెను. “ఎక్కువతక్కువ అనే భేదము వదలుడు” అనుసూక్తితోగూడ మహాత్మునిపేరు చెక్కియున్న ఫౌంటెనుకలము నొకదానిని వేలమువేయగా రూ ౨౦ లు వచ్చెను.

మహాత్ముడు దక్షిణభారతహిందీప్రచారసభయొక్క పట్టప్రదానోత్సవమును మధ్యాహ్నము గోఖలేహాలులో జరిపెను. అందరుహిందీనే నేర్చుకొనవలసినదిగ బోధించిరి. సాయంకాలము రావుబహదరు ఆర్. యస్. శ్రీనివాసన్‌గారు [నిమ్నజాతి నాయకుడు] మహాత్ముని దర్శించి మాట్లాడెను. గాంధిగారికి మొత్తము మదరాసు నగరములో రూ ౨౦౦౦౦ వసూలయ్యెను.

౨౨ వ తేది రాత్రిమహాత్ముడు మద్రాసు వదలునని సెంట్రలు స్టేషనువద్ద పలువురు కనిపెట్టుకొనియుండగా ఆగుంపు తప్పించుకొనుటకై ఎగ్మూరువద్ద రైలెక్కి గుంటూరుకు ప్రయాణమయ్యెను.

మాంసముపై మీమాంసము

[illegible]

(యమునము)

[illegible]

[illegible]

సంస్థాన వార్తలు

[illegible]

లండనులో హిందూదేశపు సంస్థానాధీశులు

[illegible]

సంస్థాన మంత్రుల సభ

[illegible]

[illegible]

వివిధవార్తలు

[illegible]

[illegible]

దక్షిణములో తుపాను

[illegible]

[illegible]

నోటీసు

[illegible]

భాగము 16 వర్గములు 18 సంపుటము లలో వచ్చునని తెలియజేయుచున్నాము.

[illegible]

ప్రొప్రైటరు

ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు.

మూలధనము	రూ 3,36,00,000
వసూలయిన	౧,౬౮,౦౦,౦౦౦
రిజర్వు ,,	౭౦,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థము మేము విలువ రూ ౧౦౦౦ రూ ౨౦౦-౧ అంతలో మొత్తపు ప్రీమియములతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦లు విలువగల పాలిసీలను క్రమముగా యివ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా ఖాతాదారులయొక్క సౌకర్యార్థము క్రొత్త సేవింగ్సు బ్యాంకుపద్ధతి ప్రవేశపెట్టినాము. అందుండి డబ్బు చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా కు వ్రాయుడు.

అబిదుస్ రోడ్డు, హైదరాబాదు (దక్కన్). రెజిమెంటల్ బజారు, సికిందరాబాదు (దక్కన్).

సింఘ్వీ (Singhvee) టెలిఫోను ౩౦౨౮

G. Raghunathmull Banker

జి. రఘునాథమల్, బ్యాంకర్

హైదరాబాదు — దక్కన్

మిసర్సు థామస్ కుక్ అండ్ సన్సు బ్యాంకర్సు, లిమిటెడ్.

వారికి

హైదరాబాదులో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుడు.

ఈ ప్రకటనలోని విశేషముల కొరకు [illegible] వ్రాయుడు.

స్వాతంత్ర్యము పొందుటకు



ఉద్యోగపు దాస్యమునుండియు, నిరుద్యోగపు విచారమునుండియు స్వాతంత్ర్యము పొందుటకు

స్టార్ ఏజన్సీ తీసికొనుడు.

1 [illegible]	4 [illegible]
2. [illegible]	5 [illegible]
3. [illegible]	6. [illegible]

మా విశేషములు

వివరములకు:— [illegible]

[illegible]

స్వల్పమొత్తము [illegible] చెల్లించిన, ఆకస్మిక ప్రమాదములవలని లాభములుగలవు.

[illegible]

పాలసీలు [illegible] నివ్వబడును.

వివరములకు;

ది స్టార్ ఆఫ్ ఇండియా ఐ. & జి. అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

(మదరాసు)

బ్రాంచి: హనుమకొండ.

ఆతంక నిగ్రహ మాత్రలు

ఇప్పటి బలవర్ధకౌషధములలో కెల్ల శ్రేష్ఠము.

ఈమాత్రలు

ఆజీర్ణరోగములను పోగొట్టును
నరములకు శక్తినిచ్చును
పాచకశక్తిని పుష్టిని యిచ్చును.
రక్తమును శుద్ధిజేసి వృద్ధిజేయును.
బలమును వృద్ధిజేయును
ప్రాణములకు నూతనోత్తేజము నిచ్చును.
ఇంకను అనేక లాభములు గలవి.

౩౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

[illegible]

కామశాస్త్రము

చదువుడు

ఆతంకనిగ్రహ ఫార్మసీ,
26 బ్రాడ్వే మద్రాసు.



విత్తనములు

వర్ష, చలికాలముల కొఱకు నమ్మకమైన విత్తనములు అమ్మబడును. తొందరగా ఆర్డరులు పంపుడు. తోటలువేయు విషయమున సలహా ఉచితముగా యివ్వబడును.

ఎం. ఆర్. సిద్దరామయ్య
తోటవ్యవసాయ నిపుణుడు
(మాజీ హార్టికల్చరల్ ఆఫీసర్ సర్కారు ఆలీ)
ది పాయినీర్ హార్టికల్చరల్ యినిస్టిట్యూట్
౧౫, ఆబిడ్సు రోడ్డు, హైదరాబాద్.

స్వదేశి స్టేషనరి కావలయునా?

[illegible]

[illegible] (మహారాష్ట్ర [illegible] ఏజంట్లు) [illegible], హైదరాబాదు.

హాలీ కల్దారు మారకము జంత్రీ

[illegible] రూపాయిల వరకు లెక్కలు చేసి ప్రకటింపబడినది. వ్యాపారస్తులకు చాల అవసరమైనది.

వెల ౨ అణాయి మాత్రమే
గోలకొండ పత్రికాలయము హైదరాబాద్.

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.